# తినే పీడ

కథ

చింతపెంట కమల

చిదంబరం తన పనులన్నీ పాలేళ్లకు అప్పగించి, నాలుగు రోజులు సిటీలో ఉంటున్న తన ఆప్తమిత్రుడు రాఘవ ఇంటికి వచ్చాడు. ఇద్దరూ ఒకే ఊళ్లో ఒకే కాలేజీలో చదివినా కానీ, వివాహాలయ్యాక రాఘవయ్యకి బాంకులో ఉద్యోగం వచ్చినందున సిటీలో స్థిరపడ్డాడు.


చిదంబరానికి పొలాలు ఉన్నందున తండ్రికి చేదోడుగా ఉంటూ, వ్యవసాయం చేసుకుంటూ ఆ ఊళ్లోనే పంచాయతీ ఆఫీసులో పనిచేస్తున్నాడు. పిల్లల్ని కూడా ఆ ఊళ్లోనే చదివిస్తున్నాడు.

రాఘవా వాళ్లూ అప్పుడప్పుడూ వచ్చి చిదంబరం ఇంట్లోనూ తమ ఇంట్లోనూ కొంతకాలం ఉండివెడుతూ ఉండేవారు. చిదంబరానికి వ్యవసాయం ఉద్యోగం రెండింటిలోనూ పనివత్తిడి వల్ల ఎక్కడికీ వెళ్లలేక పోయేవాడు. రాఘవ వచ్చినప్పుడల్లా తన ఇంటికి రమ్మని గట్టిగా చెపుతూ ఉండేవాడు.

అతి కష్టంమీద పంచాయితీ ఆఫీసు పనుల పేరుతో రెండురోజులు పర్మిషను తీసుకుని రాఘవ ఇంటికి వచ్చాడు. అతని రాకకు అంతా సంతోషించి, కుశల ప్రశ్నలు అయ్యాక "వదినగార్నీ పిల్లలనీ తీసుకురావాల్సింది.... అన్నయ్య గారూ..." అంటూ కాఫీ కప్పు అతనికి ఇచ్చింది రమణి.

అందరం కలిసి రావాలనే ఇంతకాలం వాయిదా వేసుకుంటూ వచ్చాము. ఏదో ఒక ఆటంకంతో సరిపోతోంది. ఇప్పుడైనా ఏదో ఆఫీసుపని ఉన్నందున రాగలిగాను." అన్నాడు కాఫీతాగుతూ.

అతను మొదటి సారిగా హైదరాబాదు వచ్చినందుకు సంతోషిస్తూ.



రెండు రోజులు శలవు పెట్టి చిదంబరాన్ని తీసుకుని ముందు అతని ఆఫీసు పనులు పూర్తి చెయ్యటానికి ఆఫీసుకు తీసుకువెళ్లి ఆ పని అయ్యేలా చేసాడు.

మర్నాడు స్నేహితుడికి ఊరు చూపించి, అక్కడున్న వింతలూ విశేషాలూ తిలకించి అతనికి అర్ధమయ్యేలా చెప్పటానికి తీసుకువెళ్లాడు. అక్కడున్న పురాతన కట్టడాలన్నీ చూసి "మన పూర్వీకులు నిజాయితీకీ, నిర్మలత్వానికీ ప్రాముఖ్యతను ఇవ్వటం వల్లే నాలుగు వందల సంవత్సరాలు దాటినా, వాటి చరిత్రను చాటుతూ కట్టుదిట్టంగా ఉన్నాయి. చూసేవారికి వినోదాన్నీ ఆనందాన్నీ కలుగజేస్తున్నాయి. అదే ఈ కాలం వాళ్లు కడితే పదేళ్ల తరువాత ఆ కట్టడాలు ఎక్కడ ఉన్నాయో వెతుక్కోవలసిన పరిస్థితి వస్తుంది అన్నాడు నవ్వుతూ.

నువ్వుచెప్పినదీ నిజమే. రోజులు మారిపోయాయి. మన కాటన్ దొర ధర్మమా అని ఇప్పటికీ కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి మనకి ఆహారాలకు లోటులేకుండా జరుగుతోంది. మన ప్రభుత్వం కూడా ఈ చారిత్రక కట్టడాలపై శ్రద్ధవహించి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నదువల్ల చిరస్థాయిగా నిలుస్తూ చూపరులను ఆకట్టుకుంటు న్నాయి. చూసేవారికి ఆనందాన్ని కలుగ చేస్తూ, ఇవి చూడని వారికి విడమర్చి చెప్పి వారికి చూడాలనే కోరిక కలి గించాలనిపిస్తోంది."

ఇద్దరూ నగరవైభవాని గురించి చెప్పుకుంటూ బిర్లామందిర్ చూసి లుంబినీ పార్కుకు వెళ్లారు. అక్కడ బోటులో బుద్ధ విగ్రహాన్ని చూడటానికి వెళ్లి ఆ ఏకశిలావిగ్రహాన్ని చూచి బుద్ధుని చరిత్రను స్మరించు కుని శ్రద్ధాంజలి ఘటించి ఆ ఆలోచన వచ్చిన రామారావుగారినీ శ్రమపడి చెక్కిన శిల్పా చార్యుల వారినీ చాలామెచ్చుకున్నారు.

"నువ్వసలు మీ పిల్లలనూ ఆవిడనూ తీసుకరావాల్సింది. మీ పిల్లల కసలు వాళ్లమ్మమ్మగారి ఊరు తప్పించి ఇంకేమీ తెలియవు. చదువుకునే పిల్లలకు అప్పుడప్పుడూ ఇటువంటి ప్రదేశాలు చూపిస్తే దేశచరిత్ర తెలుసుకోవటమే కాక మరింత విజ్ఞానాన్ని సంపాదించి చురుకుగా తయారయ్యేవారు. అని అన్నాడు. ఆపార్కులో ఉన్న జలవిన్యాలు

జరిగే చోట కుర్చీలో కూర్చుంటూ. ఆ జలవిన్యాసాలు చూసి అచ్చెరువొందుతూ టాంక్ బండ్ పై ఉన్న మనదేశ చరిత్రను చాటే పెద్దల విగ్రహాల్నిచూస్తూ, చీకటి పడినందున హుస్సేన్‌సాగర్‌లో పడుతున్న లైట్ల వెలుగుల్నీ, లైట్ల వెలుగులో తెల్లగా మెరుస్తున్న బిర్లామందిర్ వైభవాన్నీ తిలకించి పరవశుడయి, తప్పకుండా భార్యాపిల్లల్ని తీసుకు వచ్చి చూపించాలనుకున్నాడు.

బయటకు వచ్చాక మనం ఇంటికి వెళ్లేసరికి ఇంకో గంట పైనే పడుతుంది. బాగా ఆకలేస్తోంది. ఇక్కడికి దగ్గరలోనే 'ఈట్ స్ట్రీట్' అని కొత్తగా పెట్టారుట. అక్కడ వేడిగా ఏదయినా తినేసి వెడదాం" అంటూ అక్కడికి వెళ్లాడు రాఘవ.

"అదేంటిరా...? పేరు భలేగా ఉందే...ఈ పేరును తెలుగులో ఏమనాలిరా...? ఈట్ అంటే తినటం, స్ట్రీట్ అంటే వీధి. తినేవీధి పేరువస్తుందికదా...మనం వీధిని తినాలా...? లేక



వీధి మనల్నే తినేస్తుందా? నాకేం అర్థంకావటం లేదు. చాలా ఆశ్చర్యంగా ఉందిరా..."అని అన్నాడు.

"ఏమోరా...నాకూ తెలియదు. ఈ మధ్యనే కొత్తగా పెట్టారుట. వినటమేకానీ నేనూ ఇంత వరకూ వెళ్లలేదు. ఇవాళ అదేదో చూడాలనిపించి తీసుకువచ్చాను" అన్నాడు రాఘవ.

అక్కడ అందంగా ఆకర్షణీయంగా వరుసగా ఉన్న దుకాణాలను చూసి ఆశ్చర్యపోతూ ఇన్ని రకాల షాపులు న్నాయా...ఇందులో ఏమేం దొరుకుతాయిరా...?మన ఊళ్లో అయితే మూడోనాలుగో ఉన్నాయి. వాటికే జనం తక్కువగా ఉంటారు. ఇక్కడ ఇన్ని దుకాణాలు చూస్తుంటే మన ఊళ్లో జరిగే షష్ఠి తీర్థం లాగా ఉంది. ఊళ్లో ఉన్న జనమంతా ఇక్కడే ఉన్నారామో అనిపిస్తోంది. ఇంతకీ ఏమేం తినుబండారాలున్నాయో" అన్నాడు ఆశ్చర్యపోతూ.

"తినబోతూ రుచి అడగడమెందుకు?" అన్నట్లుగా వచ్చాంకదా అన్నీ చూసేవెడదాము. అంటూ వరుసగా ఉన్న షాపులన్నీ చూడసాగారు. అలనాటి అరిసెలూ సున్నుండలు నుంచి ఈనాటి పావ్ బాజీలు పిజ్జాలు చాట్ మసాలాలూ పానీపూరీ, కబాబ్‌లూ మిర్చిబజ్జీలూ సమోసాలూ ఇంకా చాలా కొత్త రకాలేకాక, పులిహోర పెరుగుగారెలూస చక్ర పొంగలీ, కరకజ్జాలూ, కారప్పూసలూ ఒకటేమిటి కొత్త రకాలలతో పాతరకాలు దీర్చి వచ్చేవాళ్లు నోరూరింపచేస్తున్నాయి.

జనాలంతా వరుసగా క్యూలో నుంచుని తమవంతు రాగానే కావాల్సినవి కొనుకుని, అక్కడ ఉన్న కురీలో కూర్చుని ఆవురావురు మంటూ తింటున్నారు. ఆ దుకాణదార్లు చకచకా తయారుచేసి క్షణాల్లో అందరికీ వేడి వేడిగా అందిస్తున్నారు. అంతమంది జనం ఉన్నా అక్కడ ఉన్న పరిశుభ్రత కూ వారి చాకచక్య నైపుణ్యతకూ చాలా మెచ్చుకున్నారిద్దరూనూ.

ఒకవారం రోజుల పాటు రోజూ అక్కడికి వస్తే అక్కడ తయారయ్యే అన్ని రకాలనూ రుచిచూడవచ్చేమో... అని పించింది వాళ్లిద్దరకూ.

వాళ్లకి కావాల్సినవి తినే బ్రేవ్ మని తేన్చుకుంటూ బయటకు వచ్చారిద్దరూ. భారీగా ధనమున్న వాళ్ల ఇళ్లలో కూడా పెళ్లిళ్లకు ఇన్నిరకాలు వండించ లేరేమో...? పెద్దపెద్ద హోటల్సులో కూడా ఇన్ని రకాలు ఉండవు. ఈతరం వాళ్లకి తగ్గట్లుగా ఉన్నాయి. వంట గాసూ, పచారీ సరుకులూ ధరలు పెరిగిపోయి ఆకాశాన్నంటే ఈ రోజుల్లో ఇంట్లో పొయ్యి దగ్గర కూర్చుని తిప్పలు పడేకంటే, హాయిగా ఇక్కడికి వచ్చి తిని వెళ్లటమే మంచిదేమో? శరీరానికి వ్యాయామం కూడా కలిసివస్తుంది. అనుకుంటూ ఇంతకీ మనిద్దరికీ ఎంత ఖర్చుయిందిరా? అని అన్నాడు. రాఘవ చెప్పిన సంఖ్య విన్నాక అదా సంగతి...ఇప్పుడు నాకు అర్థమయింది.

ఈట్ స్ట్రీట్ అంటే ఆ వీధిలో ఉన్న తినుబండారాలన్నీ మనం తనివి తీరాతింటే, ఆ స్ట్రీటేమో మనం తిన్న వాటికి రుసుము చెల్లించమంటూ మన జేబుల్లో వన్నీ తినేస్తోంది. భలేగా ఉందిలే వీళ్ల వ్యాపారం. వీళ్లు నామోషీ ఫీలవకుండా చేస్తున్నదుకు మెచ్చుకోవాలి. అనుకున్నాడు.

ఇంటికి చేరాక ఈ పూటకు మాకేం చెయ్యకు చెల్లెమ్మా...ఈట్ స్ట్రీట్‌కు వెళ్లి సుష్టుగా తిని వచ్చాం. ఇదివరకు జేబులో డబ్బులున్నా తినటానికి ఇన్నిరకాలు ఉండేవికావు. ఇప్పుడేనయం. జేబునిండా డబ్బు సంపాదించుకుంటే ఎన్ని రకాల సుఖాలయినా పొందవచ్చు" అంటూ సోఫాలో చేరాడు.

చిదబరం ధ్యాస అంతా తన ఇంటిమీదకు మళ్లింది. తన గృహలక్ష్మికి ఎప్పుడూ తిండి మీదే ధ్యాస. ఇంట్లో పాడి పంటలు సమృద్ధిగా ఉన్నాయి కాబట్టి సరిపోయింది. ఎప్పుడూ ఏదో ఒకటి నములుతూనే ఉంటుంది. పనిచేస్తే అలసి పోతానంటూ వంటకో మనిషిని కూడా పెట్టుకుంది. ఆ మనిషికి రెస్టు తీసుకోనివ్వకుండా రకరకాలు వండించి, అందరికీ తలాకాస్తా ఇచ్చి మిగిలినవి పైన ఎవరికీ కనిపించకుండా దాచి అటొచ్చీ ఇటొచ్చీ తింటూనే ఉంటుంది.

ఆవులయితే తినేసి నెమరువేసుకుంటూ పడుకుంటాయి. మనుషులకలా ఎందుకు పెట్టలేదో ఆ దేవుడు అని అనిపిస్తూ ఉంటుంది ఆమెను చూస్తే. పండగలొస్తే ఆ దేముడిపేరు చెప్పి తనకిష్టమైనవన్నీ చేసి తొందరగా దీపం పెట్టేసి ఇంక తినడం మొదలు పెడుతుంది. కన్న పిల్లలకి కూడా సరిగా పెట్టదు. పిల్లల్ని స్కూలుకు తెమిల్చి పంపి, అమ్మో అనిసిపోయాను అంటూ అరలీటరు పాలు చిక్కగా హార్లిక్సు కలుపుకుని తాగేస్తుంది. నిలవ ఉండే పదార్థాలు ఎక్కడ దాచుకుతింటుందో ఆ పుట్టింటిన దేవుడికి కూడా తెలియదు.

ఆవులయితే తినేసి నెమరువేసుకుంటూ పడుకుంటాయి. మనుషులకలా ఎందుకు పెట్టలేదో ఆ దేవుడు అని అనిపిస్తూ ఉంటుంది ఆమెను చూస్తే. పండగలొస్తే ఆ దేముడిపేరు చెప్పి తనకిష్టమైనవన్నీ చేసి తొందరగా దీపం పెట్టేసి ఇంక తినడం మొదలు పెడుతుంది. కన్న పిల్లలకి కూడా సరిగా పెట్టదు. పిల్లల్ని స్కూలుకు తెమిల్చి పంపి, అమ్మో అనిసిపోయాను అంటూ అరలీటరు పాలు చిక్కగా హార్లిక్సు కలుపుకుని తాగేస్తుంది. నిలవ ఉండే పదార్థాలు ఎక్కడ దాచుకుతింటుందో ఆ పుట్టింటిన దేవుడికి కూడా తెలియదు.


ఇంక పొలాన్నుండి వచ్చే పళ్లూ కాయలూ కాక చెరుకూ గడలూ తేగలూ వగైరాలన్నీ కూడా క్షణాల్లో తినేస్తుంది. పైగా తినే వయసులోనే తినాలి అంటుంది. అదీ నిజమే.

ఇంటికెవరయినా వస్తే తింటారా...?తాగుతారా...?అంటూ రకరకాల పేర్లు చెప్పి, వాళ్లని మొహమాట పెట్టేసి, వాళ్లచేత వద్దు అనిపిస్తుంది తన తియ్యటి కబుర్లతో...

ముందుగా తన భార్యనూ పిల్లలనూ తీసుకు వచ్చి భాగ్యనగరంలో వింతలన్నీ చూపించాలనుకున్నాడు. కానీ తీసుకువస్తే ఇంకేమయినా ఉందా...? ఆ ఈట్ స్ట్రీట్ పేరు వినగానే ముందు అక్కడకే తీసుకెళ్లమంటుంది.

పోనీ అని ఊరంతా చూపించి తీసుకెళ్లి పోదామనుకుంటే ముందు తినేందుకు కొత్తరకాలు ఎక్కడేం దొరుకుతాయో అని అందర్నీ ఆరాతీసి మరీ అడుగుతుంది. ఇంక అక్కడికి తీసుకెళ్లే దాకా ఊరుకోదు. ఊరు చూడ్డానికే ముందిలే అన్నీటీవీలోనే చూపిస్తున్నారు కదా. ఇవైతే అక్కడ దొరకవుఅంటూ మొండికేస్తుంది. అలా అని రాఘవ దగ్గర వదిలేస్తే వాడి సంసారంగుల్లవటమేకాక ఉన్న స్నేహంకూడా వాయ మవుతుంది. ఆవిడ తిండిపేరు చెప్పి తనో నాలుగెకరాల పొలం అమ్మాల్సి వస్తుంది.

"అమ్మో...పిల్ల పెళ్లికి వీళ్లందరినీ అక్కడికి రప్పించి ఈ పదార్థాలన్నీ వండిచమంటుందేమో? ఒకవేళ అలా జరిగితే ఇంకేమన్నా ఉందా...? కన్యాదానం సంగతి వియ్యాలవారి మర్యాదలనూ పట్టించుకోకుండా అవన్నీ మర్చిపోయి అక్కడ తింటూ కూర్చుంటుందేమో...అలవాటయిపోయింది కాబట్టి తనూ



# మొబైల్ 'త'రంగాలు

ప్రస్తుతం అందరం మొబైలు వాడ్తున్నాం. ఒకప్పుడు అది చాలా ఖరీదైంది. సైజు కూడా పెద్దగానే ఉండేది, బరువూ ఎక్కువే. ప్రస్తుతం దాన్ని ఎంచక్కా జేబులో పెట్టుకు పోవచ్చు. మొబైల్‌లో ఫోటోలు తీయొచ్చు రికార్డింగ్, వీడియో క్లిప్పింగ్, గేమ్స్ ఆటకి ఇంటర్నెట్ కనెక్షన్‌కి ఈ బుల్లి మొబైల్ ఉపయోగపడ్తోంది. దీనివల్ల పిల్లలకి క్యాన్సర్‌కూడా రావచ్చు. దీని ప్రభావం పక్షులపై ముఖ్యంగా పిచ్చుకపై. టవర్ 900 - 1800 మెగాహెర్జ్ తరంగాల్ని విడుదల చేస్తుంది. ఈ తరంగాల దుష్ప్రభావం వల్ల పక్షుల గుడ్లు పాడవుతాయి. పిల్లలు చనిపోటమో. వాటి తలలు బాగా పల్చగా చిన్నగా అవటమో జరుగుతుంది. పంజాబ్‌లో ఒక యూనివర్సిటీవారు 50 గుడ్లని ఒక అరగంట దాకా మొబైల్ రేడియేషన్‌లో ఉంచారు. అరగంట తర్వాత చూస్తే అన్నిగుడ్లు పాడైపోయి ఉన్నాయి. అందుకే పాపం మనింట్లో కుప్పి గంతులేస్తూ చూరులో కిచకిచలాడే బుల్లి పిచ్చిక ఇలా అంతరించిపోతోంది. శాస్త్రవేత్తలు ఇప్పుడే చేస్తున్నారంటే మొబైల్ రేడియేషన్ దుష్ప్రభావం నించి కాపాడే ఉపాయాల్ని వెతుకు తున్నారు. లేకుంటే మొత్తం నాశనమే గదా?

# హృదయ స్పందన..!

న్యూయార్క్‌లో ఓ మున్నాభాయీ ఉన్నాడండోయ్! జెసన్ లిమ్మెన్ ప్రతి ఆదివారం, బాగా జనం ఉన్నచోట నిలబడ్తాడు అక్కడ్నించి వెళ్ళే ప్రతి వ్యక్తిని వాటేసుకుంటాడు. ఇందులో ఎలాంటి స్వార్థం లేదు సుమా! ఒక పేరున్న కంపెనీలో ఆర్థిక సలహాదారుగా పనిచేస్తున్న అతను ఇలా అంటాడు, "ప్రపంచంలో మొదట చాలా దుఃఖం హింస ఉండేది. దాన్ని తగ్గించటం కోసమే నేనీ చిన్న ప్రయత్నం చేస్తున్నా". ఒకరోజు కేవలం గంటన్నరలో 200 మంది వచ్చే పోయేవారిని గుండెకి హత్తుకున్నాడు. మరి మీకు అతడ్ని చూడాలనిపిస్తే న్యూయార్క్‌లోని గ్రీన్ విచ్ విలేజ్ లోని వాషింగ్టన్ స్క్వేర్ పార్క్ కెళ్లండి. ఒక టైంలో అతను మున్నా భాయీ స్టైయిల్‌లో జనాల్ని క్లౌగిలించు కుంటాడు. అతన్ని వింతగా మొదట జనం శంకిస్తారు. అతని తెల్లరంగు షర్టుపై "నీడమై ఫ్రీహగ్" అని రాసి ఉంటుంది. జనాల్ని పెద్దగా పిలుస్తూ "మిమ్మల్ని



వాటేసుకోవాలనుంది" అని అరుస్తాడు. కొంతమంది నవ్వుతూ ఒప్పుకుంటే, ఇంకొందరు నిర్దాక్షిణ్యంగా తోసి పుచ్చుతారు, అనుమానిస్తారు. చక్కగా జుట్టుని షాంపూతో శుభ్రపర్చుకుని నిలబడే అతనికి బాసట ఫ్రెండ్ పోలీసుక్లెన్. పిల్లలు నవ్వుతూ అతని కౌగిట్లోకి వస్తారు. ఒక 60 ఏళ్ళ స్త్రీ అతనెంత బ్రతిమాలినా నిరాకరించిందట. వృద్ధుల్లో ఏ భావం ఏర్పడిందంటే అతన్ని చూస్తూనే "యువకులు నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు అందుకే పనీ పంగు లేకుండా రోడ్లపై ఇలా పిచ్చి వేషాలు చేస్తల్తో వెంట పడ్తున్నారు" అని. ఎవరి పిచ్చి వారి కానందం కాదండీ!

పిల్లలూ భరించగలుతు న్నారు. అదే కొత్త వాళ్లు అయితే ఆవిడ ప్రవర్తన చూసి ఆశ్చర్యపోతారు. అలా తిన్నందుకు లావుగా ఉంటుందా అని అనుకుంటే దానిక విరుద్ధంగా చాలా సన్నగా ఉంటుంది. అలా తింటుంది అని చెప్పినా ఎవరూ నమ్మరు కూడానూ. అని మనసులో అనుకున్నాడు.

రాఘవ ఇంట్లో కెళ్లి బట్టలు మార్చుకుని అతని ప్రక్కనే కూర్చుని "ఏరా...అప్పుడే నిద్ర వస్తోందా...? సోఫాలోనే నడుంబాల్చేట ట్లున్నావు." అని అడిగాడు స్నేహితుని పక్కనకూర్చుంటూ.

"అబ్బే...అదేం లేదురా ఈ ఊళ్లో ఉన్న వింతలూ విశేషాలూ చూడడానికి నా భార్యపిల్లల్ని తీసుకువస్తే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయా...? అని ఆలోచిస్తున్నాడు.

ఇంతకాలానికి రాగలిగావు కాబట్టి మీ వాళ్లకు కూడా వెంటనే చూపించాలనిపిస్తోంది కదూ త్వరగా తప్పకుండా తీసుకురా... మాకేం ఇబ్బంది లేదు. వాళ్లనయినా పంపించు...ఎన్ని రోజులయినా ఉంచుకుని అన్ని ప్రదేశాలూ చూపిస్తాను" అని అన్నాడు రాఘవ.

"నిజమేనండీ...మేము మీ ఊరికి వచ్చినప్పుడల్లా చాలా హాయిగా గడిపేస్తున్నాము. తప్పకుండా పంపించండీ..." అది రాఘవ భార్య.

"అలాగే నమ్మా...వాళ్లందరినీ తీసుకువస్తాను. మా ఊళ్లో అయితే ఖర్చులుండవుకదా. ఈ సిటీకి వస్తే జేబులో డబ్బులేకుండా ఇంట్లోంచి బైటకు వెళ్లలేము" అని చెప్పి మర్నాడే తన ఊరికి బయలుదేరి వెళ్లాడు 'చిదంబరం. బస్తీలోని ఆడంబరాలకు భయపడుతూ.